# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 08-03-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో నిర్వహించే వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటారు.**
2. **మహిళలు అన్ని రంగాల్లో అగ్రభాగాన ఉండేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**
3. **దేశ అభివృద్ధిలో బొగ్గు కీలక పాత్ర పోషిస్తోందని ఆ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.**
4. **ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాల్లో 50 కోట్ల వ్యయంతో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ తెలిపారు.**
5. **పారిశ్రామికంగా తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.**

==========================

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటారు. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో "మహిళా శక్తితో వికసిత్ భారత్" అనే అంశంపై ఈరోజు జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తోంది. కార్యక్రమంలో భాగంగా ఉన్నత స్థాయి చర్చ నిర్వహిస్తారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం, బిజినెస్, క్రీడలు, మీడియా, పరిపాలన రంగాల నుంచి ప్రఖ్యాత మహిళా నాయకులతో మూడు సదస్సులు నిర్వహిస్తారు. ప్రగతిశీల భారతదేశాన్ని రూపొందించడంలో మహిళల సహకారాన్ని తెలియజేసేందుకు వీలుగా ఈ సదస్సులు నిర్వహించనున్నారు.

--------------------------

భారతీయ మహిళలు ప్రపంచంలోనే అగ్రభాగాన ఉండేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సుకు గత రాత్రి ఆయన హాజరయ్యారు. తొలుత అంకుర సంస్థల ప్రదర్శనను తిలకించి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... తమ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొంటూ..

..వాయిస్.. 38 సెకన్లు

---------------------------

దేశ అభివృద్ధిలో బొగ్గు కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పర్యావరణ హిత బొగ్గు ఇంధనం తయారీలో భాగంగా కేంద్రం బొగ్గు గనుల శాఖ.. హైదరాబాద్ ఐఐటీతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందుకు గాను ప్రారంభ గ్రాంట్ గా కోల్ ఇండియా లిమిటెడ్ 98 కోట్ల రూపాయలను సమకూర్చనుంది. ఈ నిధులతో బొగ్గు ఇంధన రంగంలో పరిశోధనలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 72శాతం విద్యుత్ ఉత్పత్తి బొగ్గు ద్వారానే జరుగుతోందని తెలియజేస్తూ....

..వాయిస్: 28 సెకన్లు....

ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల్లో 50 కోట్ల వ్యయంతో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ తెలిపారు. బడ్జెట్ గ్రాంట్‌ను మంజూరు చేసినందుకు శాసనసభకు ధన్యవాదాలు తెలిపే సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య, ఆరోగ్యశాఖలో 9 నెలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామనీ మంత్రి స్పష్టం చేశారు. కోటీ 40 లక్షల మందికి వివిధ వ్యాధులకు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించామన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 19 ఆరోగ్య కేంద్రాల్లో ప్రివెంటివ్ క్యాన్సర్‌పై చికిత్స అందిస్తున్నామన్నారు. 108 సేవల కోసం కొత్తగా 190 అంబులెన్స్‌లను, 53 మహాప్రస్థానం అంబులెన్సులను కొనుగోలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు.

---------------------------

పారిశ్రామికంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర భారీపరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ పారిశ్రామిక వేత్తల వాణిజ్య మండలి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల 2.0 కార్యక్రమాన్ని మంత్రి నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పరిశ్రమల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. సాంకేతకను వినియోగించుకుంటూ పరిశ్రమ వర్గాలు అవకాశాలను అందుకోవాలి మంత్రి వివరిస్తూ...

...వాయిస్..

---------------------------

పేదల గృహ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బడ్జెట్ గ్రాంట్ ను మంజూరు చేసినందుకు శాసనసభకు ధన్యవాదాలు తెలిపే సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదల గృహ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. 2029 నాటికి అర్హత ఉన్న ప్రతి పేదవానికి మెరుగైన సౌకర్యవంతమైన ఇల్లు ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వర్ణాంధ్ర – 2047 లో భాగమైన పేదరిక నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వివరిస్తూ..

...వాయిస్ ..

---------------------------

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నాం. 1975లో ఐక్యరాజ్య సమితి తీర్మానం మేరకు ప్రతి ఏడాది మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సభ్యదేశాలు అమలు చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మహిళా శక్తిని చాటి చెప్పే విధంగా ఈరోజు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్షల్లో భాగంగా ఈరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం గణితం పేపర్ -1బి, జంతుశాస్త్రం పేపర్-1, చరిత్ర పేపర్-1 పరీక్షలకు సెట్ నెంబరు 3 ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల కోటా  ఎమ్మెల్సీ అభ్యర్థిగా.. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి  కొణిదెల నాగబాబు  నామినేషన్ దాఖలు చేశారు. వెలగపూడిలోని రాష్ట్ర శాసనసభ భవనంలో నిన్న రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేష్, బిజెపి శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

=====================